నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు PAGES : 12


# ‘గిరి’ వికాసం..

### స్వరాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు

- అడవిబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు
- ఐటీడీఏ ద్వారా నిరుద్యోగ యువతకు బాసట
- కొత్త జీపీల ఏర్పాటుతో ‘మా ఊళ్లో.. మా రాజ్యం’ కల సాకారం
- ఇంటింటికీ మిషన్ భగీరథ జలం
- పోడు పట్టాల పంపిణీతో నెరవేరిన దశాబ్దాల కల
- విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగు
- జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు సక్కు, కోనప్ప చొరవతో ప్రగతిబాట

..7లో



కౌటాల : మిషన్ భగీరథ నల్లా వద్ద నీళ్లు పడుతున్న మహిళ

**సమైక్య పాలకుల నిర్లక్ష్యంతో** చీకట్లో మగ్గిన గిరిపల్లెలు.. స్వరాష్ట్రంలో ప్రగతిబాట పట్టి కాంతులీనుతున్నాయి. బీఆర్ఎస్ సర్కారు నిధుల వరద పారిస్తుండగా, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప చొరవతో అనూహ్యంగా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇక ఐటీడీఏ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుండగా, సకల సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. 500 జనాభా కలిగిన తండాలు, గూడేలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయగా, స్వీయ పాలన సాగుతున్నది. ఇంటింటికీ మిషన్ భగీరథ జలం అందిస్తుండగా, దశాబ్దాల తాగు నీటి గోస తీరింది. పోడు భూములకు పట్టాలిచ్చి.. రైతుబంధు సైతం పంపిణీ చేస్తుండగా, గిరిజనం రంది లేకుంటా సాగు చేసుకుంటున్నది. ‘మన ఊరు–మన బడి’తో అడవిబిడ్డలకు ఆంగ్ల విద్య అందుతుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాధించిన గిరివికాసంపై ప్రత్యేక కథనం.. **- ఆసిఫాబాద్/కౌటాల, అక్టోబర్ 16**



సిర్పూర్(యు) మండల కేంద్రానికి వెళ్లేందుకు నిర్మించిన హైలెవల్ వంతెన



# హస్తంలో అసమ్మతి

### టికెట్ ఆశించి భంగపడిన నాయకుల కొత్త చిక్కులు

- పీఎస్ఆర్‌తో కలవలేని స్థితిలో మంచిర్యాల ఆశావహులు
- బెల్లంపల్లిలో ప్రేమ్‌సాగర్‌రావు వర్సెస్ గడ్డం వినోద్
- వేరే పార్టీలోకి మారాలనే ఆలోచనలో పలువురు నాయకులు

-2లో..

**కాంగ్రెస్ పార్టీలో** అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. తాజాగా 55 మందితో అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించడంతో ‘హస్త’వ్యస్తంగా మారుతోంది. టికెట్ ఆశించి భంగపడిన నేతలు తిరుగుబావుటా ఎగురవేస్తున్నారు. ప్రధానంగా మంచిర్యాల, బెల్లంపల్లిలో సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారు. తమకే టికెట్ వస్తోందని ఆశించిన నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. మంచిర్యాలలో ప్రేంసాగర్‌రావు వర్గానికి, సీనియర్ నాయకులు సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా పీఎస్ఆర్, గడ్డం వినోద్‌ల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటుంది. టికెట్ రాని నేతలు పక్క చూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీలతో టచ్‌లో ఉంటూ టికెట్ ఆశిస్తున్నారు. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేస్తుండడంతో ఎన్నికల్లో కష్టాలు తప్పవనే భావన ప్రజల్లో ఏర్పడుతోంది. **- మంచిర్యాల, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# తనిఖీలు పకడ్బందీగా చేపట్టండి

- నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలి
- కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్
- వాంకిడి చెక్‌పోస్టును పరిశీలించి సిబ్బందికి సూచనలు

-8లో..



వాంకిడిలో కారును తనిఖీ చేస్తున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్



నస్పూర్ : సీతారాంపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న దివాకర్‌రావు

# అన్ని వర్గాలను ఆకట్టుకున్న మ్యానిఫెస్టో

.. వివరాలు 8లో

- బీఆర్ఎస్‌తోనే మరింత ప్రగతి సాధ్యం
- మరోసారి కారు గుర్తునే గెలిపించాలి
- ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- సీతారాంపల్లిలో ఇంటింటా ప్రచారం
- దండేపల్లిలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ప్రజలకు మేలు చేసేలా మ్యానిఫెస్టో
- రాష్ట్రంలో మరోసారి అధికారం మాదే
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

-8లో..



కాగజ్‌నగర్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ కృష్ణారావు